3. గదులలో వంటకానీ, కాఫీలు, టీలుకానీ తయారు చేయరాదు.
4. ఆశ్రయము ఆవరణలో ధూమపానము, మద్యపానము, మాంసాహార భోజనము నిషేధము.
5. ఆశ్రయవాసులు అత్యవసరమయితే మాత్రమే మేనేజరు అనుమతితో బయటకు వెళ్ళవలెను. రిజిష్టర్‌లో బయటకు వెళ్ళేటప్పుడు వ్రాసిన టైము ప్రకారము తిరిగి ఆశ్రయమునకు రావలెను.
6. పఠన మందిరములోని పత్రికలు, మ్యాగజైన్లు, మరియు ఇండోర్ గదిలోని ఆట పరికరములు గదులలోనికి తీసుకొని వెళ్ళరాదు.
7. లైబ్రరీ నుండి రూముకు తీసుకొని వెళ్ళిన పుస్తకము వారము రోజులలోపల వాపసు చేయువలెను.
8. ఆశ్రయ నిర్వహణకు తప్ప వ్యక్తిగతమైన పనులకు ప్రత్యేక సిబ్బంది వుండరు.
9. ఆవరణము పరిశుభ్రముగా వుంచుటకు ప్రతి ఒక్కరు సహకరించవలెను.

VIII ఆశ్రయము నియమనిబంధనలకు విరుద్ధముగా ప్రవర్తించి యాజమాన్యమును ధిక్కరించువారి ప్రవేశమును రద్దుచేసి బయటకు పంపుటకు యాజమాన్యమునకు పూర్తి అధికారము కలదు.


**సంప్రదించవలసిన ఫోన్ నెంబరు**

**9908388484,**

**డాక్టరు కొండబోలు బసవపున్నయ్య & లక్ష్మీప్రసాద్ ట్రస్ట్**


శంకర్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్, S.V.N. కాలని, గుంటూరు. ఫోన్ : 9440676005




# డాక్టరు కొండబోలు బసవపున్నయ్య గారి

# " వృద్ధుల ఆశ్రయము "

**పలకలూరు రోడ్, గుంటూరు.**

## I ప్రవేశ విధానము :

1. ప్రవేశము యాజమాన్య నిర్ణయంపై ఆధారపడి యుండును.
2. 60 సం॥ల వయస్సు పైబడి ఎవరి పనులు వారు చేసుకొను వారు మాత్రమే ప్రవేశమునకు అర్హులు.
3. ప్రవేశము కోరువారిని, గుంటూరులో స్థిరనివాసము గలవారు గార్డియన్‌గా పరిచయము చేస్తూ పూర్తి అడ్రస్‌తో సంతకము చేయవలెను.

## II ఆశ్రయమునకు చెల్లించవలసిన వివరములు :

1. డబుల్‌రూమ్ : ఇద్దరు వుండవలెను. ప్రతి వ్యక్తి నెలకు రూ 4800/- లు చెల్లించవలెను. రిఫండబుల్ డిపాజిట్ రూ 20,000/- లు చెల్లించవలెను. అత్యవసర వైద్య ఖర్చులకు మాత్రమే ఈ డిపాజిట్ నుండి ఖర్చు పెట్టబడును.

2. డబుల్ రూమ్‌లో ఒక్కరే వుండవలెనన్నచో నెలకు చెల్లించవలసినది రూ 5700/- లు, రిఫండబుల్ డిపాజిట్ రూ 20,000/- లు చెల్లించవలెను.

3. సింగిల్ రూమ్‌లో వుండే వ్యక్తి నెలకు రూ 5200/- లు, రిఫండబుల్ డిపాజిట్ రూ 20,000/- లు చెల్లించవలెను. సింగిల్ బెడ్ రూమ్ గదులు 6 మాత్రమే కలవు.

## III ఆశ్రయములో సౌకర్యములు :

1. ప్రతి ఒక్కరికి మంచము, పరుపు, దిండు, కుర్చీ, స్టూలు, స్టీలు బీరువా లాకర్ సౌకర్యము యివ్వబడును.
2. నిర్ణీత వేళలలో టెలివిజన్ చూచుటకు ప్రత్యేక హాలు, ధ్యానము, యోగా కొరకు ప్రత్యేక హాలు కలదు.
3. భక్తులకు రామ మందిరము నిర్మించియున్నది.
4. నడకకు భవనము చుట్టూ కాలిబాట ఏర్పాటు చేయడమైనది.
5. రోజువారి బట్టలుతుకుటకు ప్రత్యేక చాకలి ఏర్పాటు కలదు. చాకలి ఖర్చులు, ఇస్త్రీ బట్టల ఖర్చు ఎవరివి వారే భరించవలెను.
   చాకలి బట్టలుతికి ఆరిన తరువాత ఎవరి బట్టలు వారికి తెచ్చి యివ్వగలదు. రూములలో (బాత్ రూములలో) బట్టలు ఉతకరాదు. తప్పనిసరిగా అందరూ చాకలికి వేయవలెను.
6. సోలార్ వాటర్ హీటర్ సిస్టమ్ నుండి ఉదయం పూట ప్రతిరూమ్‌కు వేడినీటి సరఫరా సౌకర్యము కలదు.



## IV పూర్తి శాకాహార భోజనము యీ క్రింది వేళలలో ఏర్పాటు చేయబడును. :

| | |
|---|---|
| ఉదయం - అల్పాహారము | గం. 7.30 ని॥లకు |
| మధ్యాహ్న భోజనము | గం. 12.30 ని॥లకు |
| సాయంత్రం టీ బిస్కట్ | గం. 4.30 ని॥లకు |
| రాత్రి భోజనము | గం. 7.30 ని॥లకు |

భోజనశాలలో మాత్రమే ఆహారము తీసుకొనవలెను.
గదులలోనికి ఆహారము సరఫరా చేయబడదు.

## V

1. సాధారణ అనారోగ్యమునకు డాక్టరుగారి చే ఆశ్రయమునందు తగిన సలహా ఇవ్వబడును.
2. అనారోగ్య తీవ్రతనుబట్టి వారి కుటుంబ సభ్యులకు తెలియ జేయబడును. వారు తదుపరి చికిత్స చేయించిన తరువాత మాత్రమే ఆశ్రయములో చేర్చవలెను.
3. ఆనారోగ్యతీవ్రతను బట్టి, వ్యాధి నిర్ణయాన్ని బట్టి తిరిగి ఆశ్రయములో చేర్చుకునేది, లేనిది యాజమాన్య నిర్ణయమునకు లోబడి యుండును.

## VI నిర్వహణ :

1. ఆశ్రయ నిర్వహణ, ట్రస్టు సభ్యులతో ఏర్పాటు చేయబడిన ప్రత్యేక కమిటి పర్యవేక్షించును.
2. రోజువారీ నిర్వహణ ఆశ్రయ మేనేజరు పర్యవేక్షణలో జరుగును.

## VII పాటించవలసిన నిబంధనలు :

1. బెడ్ కాఫీలు, టీలకు, రూములలోకి అనుమతిలేదు.
2. గదులలో ఎలక్ట్రికల్ హీటర్లు, ఇమ్మర్షన్ కాయిల్స్, ఇస్త్రీ పెట్టెలు వగైరా వాడుట నిషేధము.